# సారీ...డియర్!

## వివేక్ మిత్ర

"హల్లో విశ్వనాథ్‌తో మాట్లాడాలి!"

"ఆఁ విశ్వనాథ్‌నే మాట్లాడుతున్నాను."

"హల్లో విస్సూ! నేను రేవతిని. రేవతీ రాజన్ గుర్తురాలేదా! పదేళ్ళక్రితం ఢిల్లీలో ఇద్దరం కలిసి ఫ్రెంచిలో చదువుకున్నాం. గుర్తురాలేదూ!"

"హాయ్ నువ్వా! నువ్వు గుర్తురాక పోవడమేమిటి? ఎక్కడ్నుంచి మాట్లాడుతున్నావ్?"

"మీ సిటీలోంచే. నేను హైద్రాబాద్ వచ్చి రెండు రోజులయింది. ఇప్పటికి నీ టెలిఫోన్ నంబరు దొరికింది. ఎలా ఉన్నావ్? అలాగే సన్నగా, రివటలా ఉన్నావా? కాస్త ఒళ్ళు చేశావా? నేను బాగా లావెక్కిపోయాను."

"నాకూ బాగా ఒళ్ళు వచ్చింది."

"ఫోన్లో కబుర్లేనా కలుసుకోవడం లేదా?"

"సాయంత్రం ఆఫీసుకాగానే వచ్చి కలుస్తాను. ఎక్కడ దిగావ్?"

"హోటల్ బంజారా, రూం నెం. 307. సాయంత్రం ఆరు గంటలకి నీకోసం వెయిట్ చేస్తాను. ఓ.కే."

"ఓ.కే. నేను వచ్చి మా యింటికి డిన్నరుకి తీసికెడతాను."

"కొంపదీసి పెళ్ళిచేసుకున్నావా ఏమిటి?" రేవతి గలగల నవ్వింది.

"ఆ చేసుకున్నాను. ఇద్దరు పిల్లలు కూడా!"

"వెరీగుడ్...."

"నీపరిస్థితి ఏమిటి?"

"ఆ చేసుకున్నాను. వాడో యూస్‌లెస్ ఫెలో పెళ్ళాం దగ్గర డబ్బులు తీసుకుని తాగేసే రకం. అందుకని వాణ్ని ఒదిలేసి ఒంటరిగా ఉంటున్నాను."

"సరే సాయంత్రం నీకోసం వేచి చూస్తాను." అని ఫోన్ పెట్టేసింది.

నేను వెంటనే ఇంటికి ఫోన్‌చేసి సాయంత్రం యింటికి ఓ పాత స్నేహితురాల్ని డిన్నరుకి తీసుకొస్తున్నానని మాఆవిడతో చెప్పాను"

"ఎవరావిడ?"

"రేవతని ఢిల్లీలో నాతో కలిసి చదువుకుంది."

"మన ఆల్బములో ఫోటో వుంది ఆవిడేగా పళ్ళెత్తుగా, నల్లగా...."

"యస్. ఆవిడే!"

మా ఆవిడ రేవతి గురించి అలామాట్లాడేసరికి నాకు చాలా ఆనందం వేసింది. రేవతి అందగత్తె కాదని మా ఆవిడ అభిప్రాయం. ఆ అభిప్రాయమే నాకు శ్రీరామ రక్ష. నన్ను అనుమానించే అవకాశం వుండదు.

ఏడేళ్ళ తర్వాత మళ్ళీ రేవతిని కలుస్తున్నా నన్న ఆత్రం నన్ను నిలవనియ్యడం లేదు. ఏ ఫైలు తీసినా రేవతే కనిపిస్తోంది.

నా మనస్సు పదేళ్ళు వెనక్కి వెళ్ళింది. కొత్తగా ఢిల్లీలో ఉద్యోగంలో చేరినరోజులు. బోలెడంత జీతం. ఒంటరి జీవితం. సినిమాలకి, షికార్లకీ, పార్టీలకీ రికామీగా తిరిగే రోజులు. ఏ రకమయిన బాధలు, బాధ్యతలు లేని రోజులు.

సాయంత్రాలు ఎలా గడపాలో తెలిసేది కాదు. అదే అంటే ఓ స్నేహితుడు "ఇక్కడ బోలెడు కోర్సులున్నాయి. ఎందులోనయినా చేరు. కాలక్షేపం అవుతుంది. జ్ఞానమూ పెరుగుతుంది" అన్నాడు.

వెతికి వెతికి ఫ్రెంచి భాష నేర్చుకునేం



దుకు చేరాను" ఆకోర్సు మూడు నెలలు.

మొదటి రోజునే రేవతి సన్నాకర్షించింది. ఆమె పొట్టిగా. కుదమట్టంగా. నల్లగా ఉంటుంది. కొంచం పళ్ళు ఎత్తు. ముఖ్యంగా చక్రాలాంటి కళ్ళలో ఏదో ఆకర్షణ వుంది. బాగా ఎత్తుగా ఉండే పక్షం కూడా నేనామెను లైక్ చెయ్యడానికి ఓ కారణం.

మొత్తం నలభై మందిమి ఆ క్లాసులో ఉండేవాళ్ళంతా ఉత్తర భారతీయులే అంతా తెల్లగా విరిగిన పాలరంగులో ఉండేవాళ్ళు

రేవతి తమిళనాడు పిల్ల. నల్లగా ఉన్నా ఆమె మొహంలో వున్న ఆకర్షణ మిగిలిన తెల్లతోలు ఆడాళ్ళలో నాక్కనిపించేది కాదు.

చిత్రం—

మొదటి రోజున తనంతట తానేవచ్చి రేవతి నన్ను పరిచయం చేసుకుంది.

"రేపట్నుంచి మనిద్దరం పక్కపక్కనే కూర్చుందాం. ఎవరు ముందొస్తే వాళ్ళు పక్కసీటు రిజర్వ్ చేయాలి. ఓ.కే." అంది.

రోజూ నేనేముందు వెళ్ళేవాణ్ని.

డెస్క్మీద పుస్తకం పెట్టి ఆమెకోసం సీటు రిజర్వ్ చేసేవాణ్ని. ఆమె రాకకోసం ఎదురు చూసేవాణ్ని. క్లాసులోకి రాగానే నన్నుచూసి ఆనందం చిలకించేది.

అని టికీ మించి ఆమె నవ్వు నన్ను పులకరింప చేసేది. గలగల నీళ్ళు పారుతున్నట్టు నవ్వడం రేవతి ప్రత్యేకత. చిన్న జోక్ వేసినా గట్టిగా నవ్వేది. ఆమె నవ్వినపుడు కదిలే ఆమె వక్షం నన్ను కవ్వించేది.

క్లాసు పూర్తయేక ఇద్దరం కలిసి వెళ్ళి టీ తాగేవాళ్ళం. అక్కణ్నుంచి కొంతదూరం నడిచి వెళ్ళి బస్సు ఎక్కి మా ఇళ్ళకి వెళ్ళేవాళ్ళం.

తను ఎవరో చుట్టాలింట్లో ఉండేది.

రేవతి తల్లిదండ్రులు బొంబాయిలో వుండేవారు. ఆమె ప్రత్యేకంగా ఫ్రెంచి చదవ దానికి ఢిల్లీకి వచ్చింది.

రేవతితో రోజులు చాలా హాయిగా, ఆనందంగా నవనవోన్మేషంగా గడిచేవి.

ఆమె చనువుగా ప్రవర్తించే తీరుచూస్తే నాకు ఆశ్చర్యం కలిగేది. చిన్నప్పట్నుంచి పరిచయం వున్న దానిలా ప్రవర్తించేది. నా చేతులు పట్టుకోవడం, కలిసి నడిచేటప్పుడు భుజం తగిలిస్తూ నడవడం. ఏదయినా జోక్ చెప్తే మీదపడి నవ్వడం—

నాకు అంతకుముందు ఆడ స్నేహితులెవరు లేరు. నాకు వయసు వచ్చాక ఏ ఆడదానితోను అంత క్లోజుగా లేను. ఓసారి ఇద్దరం కలిసి సినిమాకి వెళ్ళాం. సినిమా జరుగుతున్నంత సేపు చేతులు పట్టుకుని కూర్చుంది. తిరిగి



✽ పార్టీ ఇస్తున్నది మీరు! మీరే ఎక్కువగా తాగెయ్యడం బాగాలేదు మేడం!

ఇళ్ళకి వెడుతుంటే ఆటోలో నా నడుంచుట్టూ చేయి వేసి నేను దిగాల్సిన చోటు వచ్చేసరికి నడుంమీద గట్టిగా గిచ్చింది.

పరిచయమైన రెండోరోజు నుంచే ఃస్వూ అని పిలవడం మొదలెట్టింది.

క్లాసులో మిగిలిన వాళ్ళంతా "నీకోకిల ఇంకా రాలేదా?" అని. "కాల్గేట్ అమ్మాయి ఏమంటోంది?" అని నన్ను ఆటపట్టించేవారు.

రేవతి మాత్రం నాతోతప్ప ఇంకెవరితోను మాట్లాడేది కాదు. మూడు నెలలు మూడు నిమిషాల్లా గడిచిపోయాయి. ఫ్రెంచి క్లాసులు పూర్తయిపోయాయి. పరీక్షలు కూడా అయిపోయాయి.

రేవతికి బొంబాయిలో ఏదో ఉద్యోగం వచ్చింది. వెంటనే వెళ్ళి జాయినవ్వాలి.

చిత్రం ఏమిటంటే—

ఆ మూడు నెలలు అంత కలిసి తిరిగినా నేనెప్పుడూ చనువు తీసుకోలేదు. చీకట్లోకలిసి నడిచినప్పుడు గాని. సినిమా హాల్ చీకట్లో గాని. జూకి. పార్కులకి వెళ్ళినపుడు పొదల వెనకాల గాని—

నా అంతట నేనెప్పుడూ కనీసం ఆమె చేయి కూడా పట్టుకోలేదు. ఆమె చనువు. నవ్వు. కదలిక. టచ్ అన్నీ నాలో ఏవో ఫీల్ కలిగించేవి అయినా నేనెప్పుడూ చనువు తీసుకుని ముందుకెళ్ళలేదు.

అప్పటి నా ప్రవర్తన నా కిప్పటికీ ఆశ్చర్యంగా ఉంటుంది.

బొంబాయి వెళ్ళిపోయేముందు "మనిద్దరం రేపంతా కలిసి తిరుగుదాం. నేను ఎల్లుండి వెళ్ళిపోవాలి" అంది.

"సరే" అన్నాను.

మర్నాడు ఉదయమే ఇద్దరం కలుసుకున్నాం జూ, మ్యూజియం, కుతుబ్‌మీనార్ పాయంత్రం దాకా ప్రేమపక్షుల్లా తిరుగుతూనేఉన్నాం అయినా నేను బిడియంగానే ఉన్నాను. నా ప్రవర్తనలో ఏమాత్రం మార్పులేదు.

"చీకటిపడ్డాక మా ఇంటికి వెడదాం" అంది

"మీ ఇంటికా?"

"అదే నేనుంటున్న ఇంటికి. మా ఆంటీ వాళ్ళు ఊరెళ్ళారు. ఈ రాత్రికి అక్కడే వుందువుగాని"

"సరే" అన్నాను.


ఆమె మాటల్లో ఏదో ఆహ్వానం ధ్వనించింది.

ఈ ముడుచుకుపోవడం వదిలించుకుని చొరవతీసుకుని ముందడుగు వేయాలని మనసులో అనుకున్నాను.

రేవతి మళ్ళీ జీవితంలో కలుస్తుందన్న ఆశ లేదు. ఆ ఒక్క రాత్రిని ఆనందమయం చేసుకోవాలని గట్టిగా అనుకున్నాను.

ఆమెతో వాళ్ళింటికి వెళ్లాను.

ముందుగా కాఫీ చేసింది. ఇద్దరం తాగాం. కాఫీ తాగినంతసేపు సోఫాలో నా పక్కనే నన్ను ఆనుకుని కూర్చుంది. ఎన్నో కబుర్లు చెప్పింది.



వంటింటి దగ్గరే నేను కుర్చీలో కూర్చుని కబుర్లు చెబుతుంటే తను వంటచేసింది. తర్వాత స్నానానికి వెడుతూ "బాత్‌రూంకి లోపల బోల్టులేదు. గెంటుకుని లోపలకి రాకేం?" అంది. నేను తలూపాను.

బట్టలేసుకుని వచ్చాక "నువ్ బాత్‌రూం లోకి వస్తావేమోనని ఎంత హడలిపోయానో" అంది.

తర్వాత నేను స్నానానికి వెళ్ళినపుడు చూస్తే బాత్‌రూంలో బోల్టు బాగానేవుంది. నేను బోల్టువేసుకుని స్నానం చేశాను.

ఇద్దరం కలిసి భోజనం చేశాం ఒకే కంచంలో. ఆతర్వాత నేను సోఫాలో కూర్చుని ఉంటే వెనకాలే వచ్చి నా తలమీద తన వక్షో జాలు ఆనించి వంగి నన్ను ముద్దుపెట్టుకుంది.

అప్పటికీ నేను చనువు తీసుకోలేదు. మరి కొంతసేపు కబుర్లు చెప్పాక—

"నన్ను చూస్తావా?" అనడిగింది.

అర్ధంకాక సరేనన్నట్టు తలూపాను.


లేచి లైటు తీసింది. ఆ చీకట్లో ఏమీ కన బడ్డంలేదు.

తను వేసుకున్న నైటీ నేలమీదకి జారిన చప్పుడు. ఎలాస్టిక్ లాగి వదిలినపుడు శరీరా నికి తగిలిన చప్పుడు. ఆమె చేతులు నడుం దగ్గర్నుంచి కిందకి జారుస్తున్నట్టు గాజుల చప్పుడు—

"లైటు వెయ్యి"

లేచి లైటువేసి ఆమెకేసి చూశాను. జీవం పోసుకున్న అజంతా విగ్రహంలా వుంది. సిగ్గుగా తల కొద్దిగా వంచి తననితాను చూసు కుంటూ నాకేసి దొంగచూపులు చూస్తుంది.

మెడ కిందనుంచి కదలిన నా చూపులు అలా అలా ఎత్తయిన వక్షోజాలమీదగా, కింద



## మందాకిని పెళ్ళి!

పాత్రలకోసం ఇప్పటి వరకూ దర్శక నిర్మాతల చుట్టూ ప్రదక్షిణలు చేసిన మందాకినిని ఇప్పుడు హఠా త్తుగా పరిశ్రమలోనివారందరూ ప్రత్యేక గౌరవానిస్తున్నారు. కారణమేమిటంటే ఇటీవల ఆమె దుబాయి వెళ్ళినపుడు అక్కడున్న ఒక చీకటి బజారు బాస్‌ని పెళ్ళాడిందని పుకారు పుట్టింది. దాంతో గతంలో ఆమెతో రాసుకు పూసుకు తిరిగినవారంతా తప్పుకు తిరుగు తున్నారు.



## కిమీ ప్రశ్న

నేను మరీ విప్పలు విడిగా నటిస్తు న్నానని కొందరుఅదే పనిగా విమర్శిస్తు న్నారు. నిజం చెప్పాలంటే నేను పూర్తిగా బట్టలు ధరించి నటిస్తే ఆ సినిమాని ఎవరు చూస్తారు? అని సూటిగా ప్రశ్నిస్తోంది అర్ధ నగ్న నటి కిమీ కట్కార్.

పొట్టమీదుగా ఇంకా ఇంకా....

"ఇలా రా!" పిల్చింది.

దగ్గరకి వెళ్ళాను.

"ముద్దుపెట్టుకో"

నుదుటిమీద మొదలుపెట్టాను. పొట్టదాకా వెళ్ళి ఆగిపోయాను.

"ఏం ఆగిపోయావేం...."

"ఏమిటో నాకేదోలా వుంది. నాకు.... నాకు....ఇదంతా ఇష్టంలేదు. అయాం సారీ— రియల్లీ సారీ"

ఆమె చటుక్కున వంగి బట్టలు తీసుకుని పక్కగదిలోకి వెళ్ళిపోయింది.

నాకు ఒళ్లే భయం వేసింది. తిరిగివచ్చి ఏం తిడుతుందోనని హడలిపోయాను. బట్ట లేసుకుని తిరిగొచ్చి నుదుటిమీద ముద్దుపెట్టు కుని "ఇలా బుద్ధూలా వుంటే ఎలా?" అంది.

మరో అరగంట తర్వాత నేనా ఇంట్లోంచి




నీకో విషయం తెలుసా సెక్రెటరీ? నేను మెట్రిక్ ఐదుసార్లు తప్పా! అందువలనే ఇంతవాడినయ్యా.

బైటకి వచ్చేసాను. ఆ మర్నాడు ఆమె బొంబాయి వెళ్ళిపోతుంటే నేను స్టేషన్లో "అయాం సారీ— నేను...."

"దాన్ని గురించి మర్చిపో...." అంది.

కొన్నాళ్ళు ఇదరం ఉత్తరాలు రాసుకున్నాం ఓ యేడాది తర్వాత నాకు హైదరాబాదుకి ట్రాన్స్‌ఫర్ అయింది. ఈ వూరు వచ్చిన కొత్తలో ఒకటి రెండు ఉత్తరాలు రాశాను. మళ్ళీ ఈమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు.

నాకు పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు. ఎన్నో సార్లు ఒక్కడిని కూర్చున్నపుడో, ఏదైనా పుస్తకం చదువుకుంటూ మధ్యలో ఆలోచిస్తు న్నపుడో రేవతి నా మనసులో కదుల్తుంది.

ఆనాటి నా భయం. పిరికితనం. చొరవ లేకపోవడం జ్ఞాపకమొచ్చి సిగ్గేస్తుంది. పాపం తను నానుంచి ఎంత ఆశించిందో అనిపి స్తుంది.

మళ్ళీ ఇన్నేళ్ళ తర్వాత....

ఇలా....

హోటల్‌కి వెళ్ళి నా కారులో ఇంటికి తీసుకొచ్చాను. రేవతిని నా భార్య ఎంతో ఆదరించి మర్యాదచేసింది. "లక్కీ ఫెలో అందమైన పెళ్ళాన్ని కొట్టేశావ్" అని రేవతి అన్నపుడు నా పెళ్ళాం కళ్ళలో వింత వెలుగు కనిపించింది.

ఆ రాత్రి డిన్నర్ పూర్తయాక రేవతిని హోటల్ దగ్గర దింపడానికి వెళ్లాను.

"కాసేపు రూంలో కూర్చుందాం" అంది.

కూడా వెళ్ళాను. రూంలో నేను కుర్చీలో కూర్చున్నాను.

బాత్‌రూంలో కెళ్ళి తను బట్టలు మార్చు కొచ్చి, నా కుర్చీ కోడుమీద కూర్చుంటూ "ఇంకా ఆనాటి బుద్ధూవే అనుకున్నాను. ఇద్దరు పిల్లల్ని కూడా పుట్టించావే!" అంది నవ్వుతూ—

ఆమె వీపుచుట్టూ చేయివేసి దగ్గరకి లాక్కు న్నాను. నా మొహం తన వక్షానికి అదుము కుంది. మెల్లగ కుర్చీలో నా వళ్లోకి జారింది.

పదేళ్ళ క్రితం నేను చూసిన ఆమె నగ్న రూపం నా కళ్ళముందు కదలడం ప్రారం భించింది.

ఆమెను రెండోసారి నిరాశపరచలేననిపిం చింది. మెల్లగా ఇద్దరం నేలమీదున్న తివాచీ మీదకి చేరుకున్నాం.

ఆమె ఏదో చెప్పబోయింది.

నా పెదాలతో ఆమె పెదాలను మూసేసి ఆమె వేపుకు ఇంకా దగ్గరగా జరిగాను.

—●—